# గమ్యానికేదారి

## యన్నంరెడ్డి వెంకటరెడ్డి



[ ఈ కథలో నేను అని చెప్పుకుంటున్నది నిజానికి నేను కాను నేను కాని నేను అని గమనించండి. ఇక చదవండి]

ఎండ.

దహించే ఎండ.

దాహాన్ని రేపే ఎండ.

సూర్యుడు నిప్పులు చెరగడం లేదు ఏకంగా గుమ్మరించేస్తున్నాడు. నీటిని ఆవిరి చేస్తున్నాడు. చెట్లను కాల్చేస్తున్నాడు.

అతను — కొండంత ఎండను మోస్తున్నాడు బాధగా, బరువుగా! ఆకలికి పేగులు మెలిచుట్టుకు పోయి, ఆర్తగీతాన్ని వినిపిస్తున్నాయి. కళ్ళు ఎర్రదనం. సూర్యుడి ఎర్రదనానికి పోటీ పడడానికి సిద్ధమవుతున్నట్టు కనిపిస్తోంది. తైల సంస్కారంలేని వెంట్రుకలు గీరేసిన తాటి పండులా ఉన్నాయి. అర్చుకుపోయిన కడుపు అడవికి అంటిన కార్చిచ్చులా కాలిపోతోంది. మండి పోతోంది. ఆకలి బాధను ఓర్చలేక పోతున్నాడు. ఓపిక నశించి పోతూంది. కళ్ళు మసకలవుతున్నాయి. కాళ్ళు తేలి పోతున్నాయి. దాహం— గొంతు తడారి పోతోంది. అడుగులు తడబడుతున్నాయి. తను...తను...స్పృహ కోల్పోతున్నాడా? తను— ఆకలి చావుకు గురవుతున్నాడా? —

చదువుతున్న రవి కాస్సేపాగి, నాకేసి చూసేడు. చివరి దాకా కాలిన సిగరెట్టుతో మరో సిగరెట్టు వెలిగించుకుని గట్టిగా దమ్ములాగి ఈజీ చెయిర్ లోంచి ముందుకు వంగి, "ఊ... చదువు..." అన్నాను కుతూహలంగా.

రవి మవునంగా ఉండిపోయేడు.

ఆత్రపోతున్నాన్నేను.

'రవీ...' అని పిలిచేను 'చదువూ...' అన్నట్టు.

"ఏముంది మూర్తీ... అతను చచ్చిపోతాడు" మామూలుగా అన్నాడు రవి.

'అంటే—ఆ ఆకలి..."

"అతన్ని చంపేసింది..."

దిగ్గున తలెత్తి 'ఎవరు?' అన్నాను.

"ఆకలి..."

నేనెందుకు ఆ ప్రశ్న వేసేనో నాకే అర్థం కాలేదు. ఎందుకో పెదవులు కదిలేయి.

'రవీ... ఆ తర్వాత కథ చదువు..."

"ఇక చదవడమెందుకు? కథ చెబుతాను..." అంటూ కాగితాలు మడిచి టేబుల్ మీద పెడుతూ

మరో కుర్చీని నాకేసి జరుపుకుంటూ అన్నాడు రవి.

రవి మంచి కథకుడని స్నేహితుడిగా నేనంటే అతిశయంగా ఉంటుంది. అతను రాసిన కథలకి బహుమతులిచ్చి పత్రికలే గుర్తించాయి. మా మధ్య స్నేహం మూడు సంవత్సరాలుగా ఉంది. అతను ఎక్కువగా జరిగిన సంఘటనలనే కథలుగా రాస్తుంటాడు. అవి ఎక్కడ తను సేకరించిందీ, ఎలా అనుభవంలోకి వచ్చిందీ తనకు కథ రాసినంతరవాత చెబుతుండేవాడు. యథార్థ సంఘటనకు కథ రూప మివ్వడానికి కావలసిన కల్పనను జోడించి తరచు కథలు అల్లుతుంటాడు. ఈయన కథలు సామాజిక స్పృహతో కూడి ఉంటాయని మనంఈ సందర్భంగా చెప్పుకోవాలి. నేను కథలు ఎక్కువగా రాయనుగానీ సాహిత్య విమర్శ చేస్తుంటాను. దేనినైనా నిష్పాక్షికంగా విమర్శించి మంచి చెడులను సమీక్షించి విలువల్ని బయటికి లాగుతానని పత్రికలు గుర్తించేయి.

అతనికి ఒక వర్గం మీద సానుభూతి ఉంది. ఆ సానుభూతిని 'శ్రామిక జనపక్షపాతం' లాంటి మాటతో ముడి వేయను. ఎంచేతంటే అతను మార్క్సును చదవలేదు. అలాంటి వాటి అవగాహనా లేదు. అందుచేత 'సమాజాన్ని చూసి స్పందించి చైతన్యవంతమైన అభ్యుదయ భావాలతో కథలు రాస్తాడని...' నా అవగాహన. ఈ మధ్య —

—మనిషి నైతికంగా ఎందుకు పతనమవుతున్నాడు?

—ఒక స్త్రీ తన రక్తమాంసపు శరీరాన్ని అమ్ముకోడానికి కైతం దిగజారిన కారణాలు ఏమిటి?

—ఒక వ్యక్తి స్వేచ్ఛను కట్టుబాట్ల పేరుతో బంధించి, మరో వ్యక్తిని గాలికి వదిలేసే ఈ సంఘంలో — గత్యంతరం లేక దోచుకోడానికి ప్రేరేపించబడిన వారి పరిస్థితులెలాంటివి?

—దుర్భర దరిద్రంతో, చాలీ చాలని జీతపు రాళ్ళతో, బ్రతుకు వెళ్ళకుంటే నిజాయితీకి దూరం కాని వాళ్ళు కైతం అంచానికి చేతులుచాచే ఇబ్బందులెలాంటివి? ఎందుకు కలిగేయి— అని ప్రశ్నిస్తావే వీటన్నిటికి ఒకటే కారణం ఆకలి'.. అనేవాడు.

అవుననక తప్పుతుందా?

ఈ మధ్య ఆకలి మీద కొన్ని కథలు హృదయాలను కదిలించేలా రాసేడు.

"మూర్తీ... ఇది రెండవసారి పిలవడం" అన్నాడు రవి.

ముందుకు వంగి వింటానికి సిద్ధమయిన నేను ఆలోచనల్లో కూరుకుపోవడం — నా పరధ్యానాన్ని గమనించి 'రెండవసారి' అని చెప్పడంతో ఆలోచనలకు చుక్కపెట్టేను.

"ఉ... చెప్పు.."

రవి మరోసారి మనసులోకి , కళ్ళలోకి చూసేడు.

ఉరకలేస్తున్న కుతూహలాన్ని గమనించినట్లు ఉన్నాడు.

"—అతను అతి తక్కువ జీతంతో ఉద్యోగంలోంచి రిట్రైర్ కాబడ్డాడు. నా అన్న దిక్కులేదు. మోసం చేసి అతనికి రావలసిన సొమ్మును కాజేసేరు కొందరు. ఆ పరిస్థితులెలాంటివో వివరిస్తూ ఎనిమిది పేజీలు రాసేను. ఆ తరవాత అతను తిండికి మొహం వాచేడు. భిక్షగాడుగా పస్తుల్ని భరించే వోపిక నశించి— చివరికి ఆ వోపికా నశించి, అడుక్కోడానికీ అశక్తుడై ఆకలికి బలైపోయేడు" ఆగేడు రవి.

నాకు ఒక ఆలోచన చటుక్కున మెరిసింది.

"ఈ కథకు సంఘటన విజయవాడలో జరిగిందే కదూ..." అన్నాను.

"అవును" అన్నాడు రవి.

ఒక్క నిట్టూర్పు విడిచేను.

"అతను ఆకలి దప్పులకు వోర్వలేక కళ్ళు తిరిగి పడిపోతే నీవు శాశ్వత నిద్రలోకి ఒరిగిపోయినట్లు రాసేవే...?'

"అదంతే..." దృఢంగా అన్నాడు రవి.

నేను మవునంగా ఉండిపోయేను.

"ఏం! చచ్చిపోయినట్టు రాయకూడదనా?" అన్నాడు.

"రాయకూడదని అనడం లేదు. కానీ అక్కడ జరిగింది వేరని..."

"ఓహో...అదా విషయం..."

'అతనికి విజయవాడ కొత్త. అతను పోవాల్సింది రాయనపాడు దగ్గర వూరు. అయితే అతనిడబ్బు సినిమా హాలు క్యూలో ఎవరో కొట్టేసేరు. తన ఇంటికి పోడానికి డబ్బులేక, ఎవరినైనా అడగడానికి అభిమానం అడ్డురాగా తన వూరికి దారీ తెలియనివాడిక, పట్టణ ప్రజలకు చెప్పే వోపిక లేక రెండు మూడు రోజులు అలాగే ఉండిపోయేడు. ఆకలి అతన్ని చంపుతోంది. కానీ అభిమానం మంటలో ఆకలి నీరిపోతూంది. గాంధినగరులో అతను స్పృహ కోల్పోయేడు—

'ఇది కదా అతను చెప్పిన కథ'

"అవును"

"మరి కథలో ఎవరికీ అతని మీద జాలి లేనట్టు రాసేవు కదా?"

"అవును"

'అతనికి డబ్బులిచ్చి, భోజనంపెట్టి పంపించేరుగా..."

"అవును"

'అతను ఈ సమాజంలోని వాడే కనుక ఈ సమాజం చేత రక్షించబడ్డాడు. మంచితనం మంటకలసిలేదు. మానవత్వం మాయం కాలేదు.'

"అబద్ధం..." దృఢంగా వినిపించింది రవి గొంతు.

"ఎలా?"

"అది పాఠకుల మీద ఎఫెక్టు కోసం అలా రాశాను. సరైతే, ఈ సంఘం అందర్నీ అన్ని విధాలా రక్షిస్తోందా?"

మవునంగా ఉండిపోయేను.

"అది సరే — అభిమానం అడ్డుపడి అతను అడుక్కోకుండా ఏమీ తినకుండా స్పృహ తప్పేడు. సరే— అదలా ఉంచు! మరి రచయితల సభల దగ్గర మనం తిన్న విస్తళ్ళను చెత్తకుండీలో ఒక ప్రక్క నందులేనా కుక్కలతో మరో పక్క బక్కచిక్కిన జీవచ్ఛవాల్లాంటి మనుషులు ఎలా అవురావురుమంటూ కుక్కలకందకుండావిస్తళ్ళను ఎలా దాచుకునిఏరుకుని అవురావురుమని తిన్నారు? ఏం? అది నీవు చూడలేదా? ఎందుకలా తినీ పారేసినవి తిని బ్రతుకీడుస్తున్నారు? ఏం? ఎందుకలా చెత్తకుండీ తిండికి దిగజారేరు? దానికిజవాబునీదగ్గరలేదుదానికి జవాబు నీవు చెప్పలేవు..."

నేను మవునాన్ని ఛేగల్చుకుని మెల్లగా అన్నాను.

'ఒక్కటి మాత్రం చెప్పగలను—నిజంగా వాళ్ళు కష్టించి పని చేయని వాళ్ళు, అడుక్కోవడం అలవాటుగా చేసుకున్నవాళ్ళు...'

"కాదు... ఎంతమాత్రమూ కాదు..."

"అంతేకాదు వాళ్ళు వాలుగిళ్ళు అడుక్కున్న అన్నాన్ని అమ్ముకుంటారన్న సంగతి నీకు తెలుసా?'

"మూర్తీ... అన్నం ఎక్కువ పోగవుతుందని వూహించి, అమ్ముకుంటారని అనుకుంటున్నావా?" అన్నాడు రవి.

'కాదు'

"మరి — అమ్ముకుంటారని ఎవరు చెప్పేరు?" ముడేసిన భ్రుకుటితో అడిగేడు.

'ఎవరూ చెప్పలేదు..."

"మరెలా అనగలిగేవు?"

"నేను నా కళ్ళతో చూశాను కనుక..."

"మూర్తీ..." షాక్ ఫీలయ్యేడు రవి.

"అవును రవీ.... అమ్ముకోవడం నేను కళ్ళారా చూశాను."

"మూర్తీ..." రవి బాధపడుతున్నాడు.

"రవీ ...మరొక్క విషయం— ఆకలి కడుపులన్నీ కలిసి పోరాటం సాగిస్తే '— అని కదా నీ ఆలోచన... అయితే, ఆ పోరాటాన్ని పెట్టుబడిదారుల మీద జరపాలి. బాగుంది రవీ — కదుపు మాడిన కడుపులు, కడుపు కదపలేని కడుపులతో ఎలా తలపడతాయని నీవు తలపోస్తున్నావు? నీడు లేవడానికీ, ఆ రవడానికీ బలం చాలదే...? ఇక కండ బట్టి, కొవ్వుపట్టినపెట్టుబడిదారుని ఎలా ఎదుర్కొని బ్రతక్కలడు? సమిధై పోవడమేనూర్యుడి ముందు ఉసిరికలా ఆహుతైపోవడమే అనమిధనడి' ఆగేను. ఒ దీర శ్వాస విడిచాను.

"మరెలా తను స్థానాన్ని, ఉనికిని నిలుపుకోవడం..?"

'అందుకు నిర్దేశించిన కొన్ని గమ్యాలున్నాయి. గమ్యాన్ని అర్థం చేసుకుని కావలసిన వాతావరణాన్ని మీలాంటి రచయితలు కల్పించాలి. ఆ గమ్యానికి కావలసిన బాక్ గ్రౌండ్ను మీరు తయారు చేయాలి. అప్పుడే... అప్పుడే వాళ్ళకు ముక్తి: విముక్తి'.

"మూర్తీ... ఆ గమ్యానికి దారి నాకు చూపగలవా?"

నాకు తెలిసిందంతా చెప్పేను. భీరువాలోంచి కొన్ని పుస్తకాల్ని ఇచ్చాను. బయట గదిలో విచ్చిన మబ్బుల్లోంచి రవి తేజస్సు ప్రకాశిస్తోంది. ★